రోగులకు మెరుగైన సేవలు అందించాలి

• ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 17: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ జనరల్ దవాఖానలో తెలంగాణ మెడికల్ ఉద్యోగుల సంఘం, కాంట్రాక్ట్ వర్కర్స్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సంపత్ సింగ్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు కంటి పరీక్షలు చేసుకోవాలి

• ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కిషన్

వినియోగదారులకు కంటి పరీక్షలు చేయిస్తున్న డీటీసీ కిషన్, ఎంవీఐలు

మహబూబ్‌నగర్, జనవరి 17: వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడిపేందుకు తప్పనిసరిగా కంటిపరీక్షలు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కిషన్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలోని ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఉచితంగా కంటి వైద్యశిబిరం నిర్వహించారు. డీటీసీ కంటివైద్యశిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వాహనదారులనుద్దేశించి కమిషనర్ మాట్లాడారు. ప్రస్తుతం వాహనాల రద్దీ పెరిగిపోయినందున ప్రతి ఒక్కరూ కంటి సమస్యలు ఉన్నవారు కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవని పేర్కొన్నారు. కంటి పరీక్షలను ప్రభుత్వ జనరల్ దవాఖాన వైద్యులు, ఆప్తాలమిక్ దత్తాత్రేయ ఆధ్వర్యంలో రవాణా సేవల కోసం వచ్చిన వినియోగదారులు ప్రతిఒక్కరికీ ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంవీఐ రఘుకుమార్, పెబ్బేర్ ఎంవీఐ వాసుదేవ్‌రావు, ఆర్టీఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలి

రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న ప్రాజెక్టు మేనేజర్ దీప మాడియా

మూసాపేట(అడ్డాకుల), జనవరి 17: రక్తదానం చేసి ప్రమాదంలో ఉన్నవారి ప్రాణాలను కాపాడాలని వెస్టన్ ఆంధ్రా టోల్‌వేస్ ప్రాజెక్టు మేనేజర్ దీపమాడియా పేర్కొన్నారు. శుక్రవారం అడ్డాకుల మండలంలోని శాఖాపూర్ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో 36వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని టోల్‌ప్లాజాలో నిర్వహించిన ఉచిత వైద్య, రక్తదాన శిబిరం విజయవంతమైంది. జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో టోల్‌ప్లాజా మేనేజర్లు సంతోష్‌కుమార్, జితేందర్, సతీశ్, కిరీటి, మద్దూరు సురేందర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

గాయపడిన స్నేహితులకు ఆర్థిక సాయం

స్నేహితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మూసాపేట, జనవరి 17: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముగ్గురు స్నేహితులకు పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని జానంపేటకు చెందిన ముగ్గురికి గతంలో రోడ్డు ప్రమాదం జరిగి గాయాలయ్యాయి. వారితోపాటు జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరంలో 10వ తరగతి చదివిని తోటి విద్యార్థులు చందాలు పోగు చేశారు. ఆ డబ్బులను గాయపడి చికిత్స పొందుతున్న స్నేహితులు బోయ ఆంజనేయులుకు రూ.10వేలు, బోయ నర్సింహులుకు రూ.10 వేలు, రాములకు రూ.8వేలు అందజేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.270 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
And
B.Srinivasulu and others ... Opponents
NOTICE
To
1) B.Srinivasulu S/o Badam Pandaiah, aged 40 years, Occ: Real Estate Business,R/o H.No.2-132, Nasurlabad Vg. Jadcherla Mdl. Mahabubnagar Dist, Cell No. 9908838038.
3) J.V. Sathyanarayana S/o J.V. Kishtaiah, aged 48 years, Occ: Srihari Krishna Medical Store at Mahabubnagar, R/o H.No.1-10-5/17/B/3, Shah Saheb Gutta, Mahabubnagar town and Dist. cell. 8639260193.
Opponents No.1 to 3
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-01-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

కందులు @ రూ.8,459

నారాయణపేట టౌన్, జనవరి 17 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో శుక్రవారం 163 క్వింటాళ్ల తెల్లకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.8,459 కనిష్ఠంగా రూ.7,630 ధర పలికాయి. అదేవిధంగా 1,133 క్వింటాళ్ల ఎర్రకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ. 8,057 కనిష్ఠంగా రూ. 6,750 ధర పలికింది. 950 క్వింటాళ్ల వేరుశనగ విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.5,969 కనిష్ఠంగా రూ.3,709 ధర పలికింది. 4 క్వింటాళ్ల అలసందలు విక్రయానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.6,391 కనిష్ఠంగా రూ.5,700 ధర పలికింది. 17 క్వింటాళ్ల సోనాధాన్యం విక్రయానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.2,471 కనిష్ఠంగా రూ.2,351 ధర పలికినట్లు యార్డు సూపర్‌వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LIC
We are Hiring
ప్రభుత్వరంగ సంస్థ అయిన LIC సంస్థలో
LIC సంస్థ నుండి
కెరియర్ ఏజెంట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము
అర్హత: 10th పాస్
స్టైఫండ్: నెలకు 7,000+ ఆకర్షణీయమైన కమీషన్
సదుపాయాలు: మెడిక్లైమ్, గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ & ఇతర సదుపాయాలు
వయస్సు: 21 సం. లు నిండి ఉండాలి.
Cell: 7337069988, 9440238948

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వ్యవసాయేతర భూములను గుర్తించాలి

పోమాలలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

హస్నాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

• కలెక్టర్ విజయేందిరబోయి

నవాబ్‌పేట, జనవరి 17: గ్రామాల్లో ప్రభుత్వ భూములు, వ్యవసాయేతర భూములను పకడ్బందీగా గుర్తించాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులకు సూచించారు. మండలంలోని పోమాలలో అధికారులు చేపడుతున్న సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న రైతుభరోసా పథకానికి లబ్ధిదారులను చాలా జాగ్రత్తగా గుర్తించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అలాగే నూతనంగా చేసుకున్న రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాత, పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేయాలి

భూత్పూర్, జనవరి 17: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని హస్నాపూర్‌లో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు పంపిణీ, వ్యవసాయ కూలీలను గుర్తించడం కార్యక్రమాలను ఎక్కడా తప్పుల్లేకుండా చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఎంపీడీవో ప్రభాకరాచారి, తాసీల్దార్ రెహమాన్, ఎంపీవో శ్రీదేవి, ఏవో మురళీధర్, ఏఈ స్వామి పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా అధికారుల సర్వే

దేవరకద్ర, జనవరి 17: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనున్న రైతుభరోసాకు మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు ముమ్మరంగా సర్వే చేస్తున్నారు. మండలంలో శుక్రవారం మొత్తం 8 టీమ్‌లతో సర్వే నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మీనుగోనిపల్లి, గుడిబండలో ఎంపీడీవో శ్రీనివాసులు, లక్ష్మీపల్లి, హజిల్లాపూర్‌లో తాసీల్దార్ కృష్ణయ్యతోపాటు అధికారులు రైతుల పొలాలు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటలను గుర్తించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. రైతులు పంటలు పండిస్తున్నారా లేక ఏమైనా కట్టడాలు, ప్లాట్లు ఉన్నాయా అనే విషయంపై ప్రతిగ్రామంలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయోగ్యమైన రైతుల భూములకు మాత్రమే రైతుభరోసా అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శరత్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఇంటింటి సర్వే

మరికల్, జనవరి 17 : మండలంలోని తీలేరు గ్రామంలో శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులు, తాసీల్దార్ అనిల్ కుమార్ ఇంటింటి సర్వేను నిర్వహించారు. రైతుభరోసాపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు తాసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఏవో దినకర్, ఏఈవో పరశురాం, గిర్దావరి సుధాకర్‌రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జనవరి 31వరకు వీవీఎస్ స్కీమ్ పొడిగింపు

• ఇన్‌కం టాక్స్ ఆఫీసర్ మనోజ్‌కుమార్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 17: ఉమ్మడి జిల్లాలో ఆదాయపు పన్ను కట్టే వారందరికీ వివాద సే విశ్వాస్ -2024 స్కీంను జనవరి 31 వరకు పొడగించినట్లు జిల్లా ఆదాయ పన్ను శాఖ అధికారి మనోజ్‌కుమార్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వివాద్ సే విశ్వాస్ స్కీం పన్ను కట్టే వారికి అనేక అనుకూల అంశాలు ఉన్నాయని వివరించారు. ఆదాయపు పన్ను అసెస్‌మెంట్ చేశాక ఆదాయంపై వచ్చిన ట్యాక్స్ నచ్చకపోతే అప్పీలుకు పోయేవారిని.. దీనికోసం ఇన్‌కం టాక్స్ ట్రిబ్యునల్‌కు పోవాల్సి ఉంటుందని.. పన్ను కట్టే వారు డాక్యుమెంటరీ ఎవిడెన్స్ సమర్పించాల్సి వచ్చేదన్నారు. ఈ స్కీం ద్వారా డిస్ప్యూట్ టాక్స్ కడితే చాలు అప్పీలుకు పోవాల్సిన అవసరంలేదని వివరించారు. ఫ్రెండ్లీగా ఆదాయపు పన్ను కట్టేవారికి అప్పీళ్లను తగ్గించాలనే ఉద్దేశంతో ఈ స్కీంను ప్రవేశపెట్టిందన్నారు. ఉమ్మడి జిల్లాలో 10,636 మంది తప్పుడు రిఫండ్ క్లెయిమ్‌లు చేశారని, టాక్స్ కట్ అయితే రిఫండ్ వస్తుందనే భ్రమలో పడుతున్నారన్నారు. తప్పుడు రిఫండ్ క్లెయిమ్ చేస్తే ట్యాక్స్ పేయర్ల కే రిస్క్ ఉంటుందన్నారు. స్క్రూట్నీలో తేలితే ఫెనాల్టీతోపాటు ప్రాసిక్యూషన్ కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సపోర్ట్ డాక్యుమెంట్ లేకుండా రిఫండ్ కోసం తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు. పన్ను కట్టే వారికి అవగాహన కల్పించడానికే కేంద్ర ప్రిన్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇన్‌కం టాక్స్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నవాళ్లు సెక్షన్ 234ఏ 234బీ కింద టాక్స్ పేయర్లు20% ఆన్ డిమాండ్ టాక్స్ పే చేస్తే 50% ఇబ్బందులు తగ్గిపోతాయని, అందుకే వీవీఎస్ స్కీమ్ ఉపయోగించుకోవాలని కోరారు. సమావేశంలో ఇన్‌కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ నర్మద జంగ, ఉమ్మడి జిల్లాకు చెందిన చార్టెడ్ అకౌంటెంట్లు, ఆడిటర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఇన్‌కం టాక్స్ అధికారులు

పరిహారం ఇవ్వాలి

నారాయణపేట టౌన్, జనవరి 17 : సంగంబండ కాల్వ కోసం చేపట్టిన భూసేకరణలో భూమి కోల్పోయినా వారికి నష్టపరిహారం ఇవ్వాలని నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన రైతులు వీరన్నగౌడ్, జంల్యాల కిష్టన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. సంగంబండ భూసేకరణలో తమకు చెందిన ఎకరా 36గుంటల భూమిని ఇచ్చామని, ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదన్నారు. భూసేకరణ కార్యాలయంలో అధికారులను కలిశామని రూ.లక్షల్లో పర్సెంటేజీలను డిమాండ్ చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టరేట్ ఏవో జయసుధను వివరణ కోరగా బాధిత రైతులు శుక్రవారం తనను కలిసి విషయం తెలిపారని పిటిషన్ ఇవ్వలేదన్నారు. సోమవారం వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని తెలిపినట్లు చెప్పారు. ఈ విషయాన్ని అదనపు కలెక్టర్ బేన్‌షాలం దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆమె తెలియజేశారు.

ఆలయ భూమిని పరిరక్షించాలి

ఊట్కూర్, జనవరి 17 : మండలంలోని పల్లెకుంట శివారు సర్వేనెంబర్ 20లో ఉన్న 5.23 ఎకరాల ఆలయభూమిని పరిరక్షించేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఓబ్లాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తాసీల్దార్ రవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఓబ్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన వ్యవసాయ భూమిని గ్రామస్తులు 50 ఏండ్లుగా సాగుచేస్తూ పంటలు పండిస్తున్నారన్నారు. కాగా కొందరు దళారులు అధికారులతో కలిసి భూమి రికార్డులను తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భీంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, అంజప్ప, రాఘవేంద్రాచారి పాల్గొన్నారు.

కులగణన లింకు పెట్టొద్దు

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 17: కొత్తరేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం కులగణన సర్వేను లింకు పెట్టొద్దని బీసీ సమాజ్‌రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్ తెలిపారు. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కులగణన 96శాతం పూర్తయిందని చెప్పడంలో నిజం లేదన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 80శాతమే పూర్తయిందని చెప్పడంలో నిజం లేదన్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలు, చాలామంది ప్రజలు ఈ సర్వేలో పాల్గొనలేరు.. మరి అలాంటప్పుడు పూర్తిగా సర్వే కానీ సర్వేతో రేషన్‌కార్డు జారీలో కోతలు పెట్టేందుకు ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు కనిపిస్తుందన్నారు. అదేవిధంగా దరఖాస్తు విధానం తీసేసి కులగణన వివరాలకు లింకు పెట్టడంతో అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రభుత్వం తమ వద్ద ఉన్న వివరాల ఆధారంగా కొత్తరేషన్ కార్డులు జారీ చేస్తే, సర్వేలో ఒకవేళ తప్పులు దొర్లితే అర్హులైన వారికి రేషన్‌కార్డులు వచ్చే అవకాశం పోతుందన్నారు. అందువల్ల ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల జారీకి ఇప్పటివరకు అనుసరించిన దరఖాస్తు విధానంతో ముందుకెళ్లాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మాగనూరు, జనవరి 17 : మాగనూరు, కృష్ణ మండలకేంద్రాలతోపాటు వివిధగ్రామాల్లో నేడు 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈలు గంగాధర్, ధర్మతేజ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 132/33కేవీ మక్తల్ సబ్‌స్టేషన్‌లో కొత్తలైన్ల పనులు చేస్తున్నామని, విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

అర్హులను పథకాలకు ఎంపిక చేయాలి

• అదనపు కలెక్టర్ బెన్ షాలం

మక్తల్, జనవరి 17 : ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన

ఎంపిక ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ప్రతిఒక్కరినీ ఎంపిక చేసే ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని అదనపుకలెక్టర్ బెన్‌షాలం అన్నారు. శుక్రవారం మండలంలోని దాసరపల్లిలో వారు అధికారులు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల్లో భాగంగా రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన లబ్ధిదారులను నిష్పక్షపాతంగా అధికారులు ఎంపిక చేయాలని ఆదేశించారు. ప్రతిగ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు

నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

నారాయణపేట రూరల్, జనవరి 17 : జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశానికి కోసం నేడు పరీక్ష నిర్వహిస్తున్నట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు. జిల్లాకేంద్రంలో గురుకుల, లిటిల్‌స్టార్, ప్రభుత్వ బాలికల పాఠశాలలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అందులో 696 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు చీఫ్ సూపరింటెండెంట్లు, ముగ్గురు అబ్జర్వర్లు, 36 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ఉదయం 11:30 నుంచి 1:30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామన్నారు. పేటలోని లిటిల్ స్టార్ పరీక్షాకేంద్రంలో ఏర్పాట్లను డీఈవో గోవిందరాజులు, సీఎంవో రాజేంద్రకుమార్ పరిశీలించారు. జీహెచ్‌ఎం భారతి, సైన్స్ అధికారి భానుప్రకాశ్, రమేశ్, మధుసూదన్ రావు, సాయప్పలు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో గోవిందరాజులు

వేగవంతమైన సేవలు అందించాలి

ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్సై వెంకటేశ్వర్లు

నారాయణపేట టౌన్, జనవరి 17 : పోలీసులు ఆధునిక టెక్నాలజీని వినియోగించుకొని ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని డీజీపీ జితేందర్ సూచించారు. మహబూబ్‌నగర్‌లో శుక్రవారం జరిగిన మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల పోలీసుల సమీక్షా సమావేశంలో పేట జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు డీజీపీ జితేందర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, నర్వ పీసీ కానిస్టేబుల్ రవీంద్రనాథ్, ఏఆర్ పీసీ నాగరాజు ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ఎస్పీ యోగేశ్‌గౌతమ్, అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్‌హక్, డీఎస్పీ లింగయ్య, సీఐలు చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, రాంలాల్ పాల్గొన్నారు.

వన్‌టైమ్ సెటిల్‌మెంట్ సద్వినియోగం చేసుకోవాలి

నవాబ్‌పేట, జనవరి 17: రైతులు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు కోరారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సింగిల్‌విండో ద్వారా రుణాలు పొంది చెల్లించకుండా మొండి బకాయి పడ్డ రైతులకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. మొండి బకాయిదారులు ఫిబ్రవరి 15వ తేదీ వరకు తమ రుణాలు చెల్లిస్తే అపరాధ వడ్డీ మినహాయింపు ఉంటుందని వివరించారు. సొసైటీలో 204 మంది రైతులు మొండి బకాయి ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీలో 120 మంది రైతులకు రూ.40లక్షల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సొసైటీకి రూ.40లక్షల కమీషన్ వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో హన్మంతు తదితరులు ఉన్నారు.

కుంటలో పడి వృద్ధుడు మృతి

మహ్మదాబాద్, జనవరి 17: కుంటలో పడి వృద్ధుడు మృతిచెందిన ఘటన మండలంలోని ధర్మాపూర్‌లో చోటుచేసుకున్నది. కుటుంబీకులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. ధర్మాపూర్‌కు చెందిన కావలి నర్సింహులు శుక్రవారం బహిర్భూకి నీటికుంటకు వెళ్లాడు. కాలకృత్యాలు తీర్చుకుంటుండగా ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతిచెందాడు. బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి ఎంతసేపటికీ తిరిగి రాక పోగా గమనించిన కుటుంబీకులు చుట్టుపక్కల వెతికారు. కుంట దగ్గరకు వెళ్లి చూడగా వృద్ధుడి చేతికర్ర కుంటలో తేలుతూ కన్పించింది. అనుమానం వచ్చిన కుటుంబీకులు కుంటలో దిగి చూడగా కుంటలో మునిగి చనిపోయినట్లు గుర్తించారు.

విహారయాత్రలో విద్యార్థులు



విహారయాత్రకు బయలుదేరిన హన్వాడ విద్యార్థులు

హన్వాడ, జనవరి 17: మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థులు మూడు రోజులపాటు విహార యాత్రకు శుక్రవారం తెల్లవారుజాములన బయలుదేరి వెళ్లారు. విజయవాడ, అరుణాచలం, విశాఖపట్నం తదితర ప్రాంతాలను సందర్శించనున్నట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపారు. విద్యార్థుల విజ్ఞానం పెంపొందడానికి, వారిలో అవగాహన కల్పించడం కోసం ఇలాంటి యాత్రలు విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

మనస్తాపంతో యువతి ఆత్మహత్య

మహ్మదాబాద్, జనవరి 17: తన ప్రేమను పెద్దలు అంగీకరించలేదని ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని ధర్మాపూర్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కావలి యాదయ్య చిన్నకూతురు నవనీత(19) మహబుబ్‌నగర్‌లో ఓ కళాశాలలో నర్సింగ్ చదువుతుం ది. కొంత కాలంగా ఓ యువకుడిని ప్రేమించింది. ప్రేమ వ్యవహారం కుటుంబ సభ్యులు అంగీకరించక పోవడంతో మనస్తాపానికి గురై శుక్రవారం ఉదయం 10గంటలకు ఇంట్లో ఎవరూలేని సమయంలో దూళానికి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించి తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతువేదికలను వినియోగించాలి

నవాబ్‌పేట, జనవరి 17: గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సర్వతోముఖాభివృద్ధికి నిర్మించిన రైతు వేదికలను రైతుల కోసమే వినియోగించాలని లింగంపల్లి రైతులు సీజీజీ బృందం ఎదుట మొరపెట్టుకున్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం హైదరాబాద్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సీజీజీ)కి చెందిన చంద్రమోహన్ బృందం శుక్రవారం రైతువేదికల వినియోగంపై సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని లింగంపల్లి రైతువేదికను ఎంపిక చేసుకొని అక్కడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులు.. సర్వే బృందంతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతువేదికలకు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం, అధికారులు పెద్దగా ప్రాధాన్యమివ్వడంలేదని తెలిపారు. రైతువేదికల్లో రైతులకు నూతన వ్యవసాయ టెక్నాలజీ అందజేయాలని, మట్టి నమూనా యంత్రాలు, నూతన వంగడాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీనయ్య, రైతులు ముత్యాల చంద్రశేఖర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, బాలకిష్టయ్య, మాసయ్య, శ్రీను, జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న సీజీజీ బృందం సభ్యులు



విద్యార్థులతో మాట్లాడుతున్న షీ టీమ్ పోలీసు బాలరాజు

ఆత్మరక్షణకు కరాటే అవసరం

నారాయణపేట టౌన్, జనవరి 17 : ఆత్మరక్షణ కోసం చిన్నతనం నుంచే కరాటే నేర్చుకోవాలని షీటీమ్ పోలీసు బాలరాజు సూచించారు. శుక్రవారం పట్టణంలోని మినీ స్టేడియంలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు ఆత్మరక్షణ, సైబర్‌నేరాలు, అపరిచిత వ్యక్తులపై వ్యవహరించాల్సిన తీరు, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

తాసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

కృష్ణ, జనవరి 17 : కృష్ణ మండల నూతన తాసీల్దార్‌గా శుక్రవారం వెంకటేశ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నేతలు, కార్యాలయ సిబ్బంది సన్మానించి స్వాగతం పలికారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

నారాయణపేట టౌన్, జనవరి 17 : కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసి కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కృష్ణ డిమాండ్ చేశారు. కోటకొండ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న ధర్నా శుక్రవారం రెండో రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని చుట్టూ ఉన్న 20గ్రామాల ప్రజల ఆకాంక్ష అన్నారు. స్వయానా సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నికల సమయంలో జరిగిన బహిరంగసభలో కోటకొండ, కాన్‌కుర్తి, గార్లపాడ్ గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు శివకుమార్ రెడ్డి పలుమార్లు తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ఏఐయూకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కృష్ణ

దామరగిద్దకు దయాకర్‌రెడ్డి

దామరగిద్ద, జనవరి 17 : తాసీల్దార్‌గా దయాకర్‌రెడ్డి శుక్రవారం విధుల్లో చేరారు. తాసీల్దార్‌గా విధులు నిర్వహించిన జయరాములు బదిలీఅయ్యారు. శుక్రవారం కృష్ణ మండలం నుంచి బదిలై దామరగిద్దకు వచ్చారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మక్తల్, జనవరి 17 : మక్తల్, కృష్ణ మండలాల్లో విద్యుత్ మరమ్మతుల వల్ల విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రామకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.